శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న హోమ్ మినిస్టర్







# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక — అవినీతిపై నిఘా — RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: వెల - 6 సంపుటి : 13 - సంచిక 191 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 26- 11 - 2024 పేజీలు : 8




## రూ. 100కోట్లు మాకొద్దు

**విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం**

**ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం**

**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి**

స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు.


-మిగతా 2లో

## సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు: సీఎం

**రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకం గురించి చర్చ**

**పైలట్ ప్రాజెక్టు కోసం కుప్పం నియోజకవర్గం ఎంపిక**



ఏపీలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూర్య ఘర్' పథకం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి ఆఫీసు సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా మారాలని అన్నారు.

సౌర విద్యుత్ విధానంలో... గృహ అవసరాలకు సరిపోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు విక్రయించవచ్చని, తద్వారా అదనంగా ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలు గరిష్ఠ లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేటి సమీక్షలో సోలార్ విలేజ్ అంశం కూడా సమీక్షకు వచ్చింది. 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు పైలట్ ప్రాజెక్టుగా సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంను ఎంపిక చేశారు.

## వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతిపై స్పందించిన కవిత

**ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థత**

**పరిస్థితి విషమించడంతో విద్యార్థిని శైలజ నిమ్స్‌కు తరలింపు**

**తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ప్రాణాలు తీసిన కాంగ్రెస్**

**ఇప్పుడు విద్యార్థుల ప్రాణాలు తీస్తోందని కవిత ఆగ్రహం**



వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్‌కు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ నెల 3వ తేదీన వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తినడంతో పలువురు విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో శైలజ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు.

-మిగతా 2లో

## మాటిచ్చిన విధంగానే హైకోర్టు బెంచ్ కర్నూలులో పెడుతున్నాం

**మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన కర్నూలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు**

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు.. మంత్రి టి.జి భరత్**

కర్నూలు పల్లె వెలుగు న్యూస్

వివరాలు 2లో



## జగన్ ఇచ్చిన అనుమతులు రద్దు చేయండి

## చంద్రబాబుకు షర్మిల లేఖ

**అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్న షర్మిల**

**అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమన్న షర్మిల**

**అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడంపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్**




అదానీ కంపెనీలకు జగన్ అనుమతులు ఇవ్వడం మీద దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల లేఖ రాశారు. అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఆ లేఖలో కోరారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం అన్నారు. గత ప్రభుత్వం హయాంలో అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడం ఎందుకో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై లక్షన్నర కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. అదానీతో జరిగిన ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు.నాడు జరిగిన ఒప్పందాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టును అదానీ కంపెనీకి అప్పగించడంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాగా అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడంతో గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది.



## సోలార్ పవర్ స్కామ్ కేసులో జగన్ టార్గెట్ అయ్యారా?

# ఏపీలో దర్యాప్తు సాధ్యమేనా?

అమెరికాలో కేసు.. దేశాన్ని ఊపేస్తున్న వ్యవహారం.. అపోజిషన్ నేతను టార్గెట్ చేస్తున్న తీరుతో.. సోలార్ పవర్ కొనుగోళ్ల కేసు ఓవర్ టు ఏపీ అయిపోయింది. దేశం మొత్తం అదానీ సెంట్రిక్‌గా చర్చ జరుగుతుంటే ఏపీలో మాత్రం జగన్‌ను కార్నర్ చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జగన్‌ను ప్రాసిక్యూట్ చేసే అవకాశాలను పరిశీలిస్తోందట రాష్ట్ర ప్రభుత్వం. విద్యుత్ కొనుగోలు అగ్రిమెంట్ వ్యవహారంలో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ గౌతమ్ అదానీతో పాటు ఆయన సన్నిహితులపై కేసు పెట్టింది.

2లో

## ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

**ఈ నెల 29న ప్రధాని మోదీ విశాఖ పర్యటన**

**ఏపీకి తుపాను ముప్పు**

**ప్రధాని పర్యటన రద్దు చేస్తున్నట్టు పీఎంవో సమాచారం!**



ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖలో పర్యటించాల్సి ఉండగా... ఇప్పుడా పర్యటన రద్దయింది. ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ప్రధాని పర్యటన రద్దు చేశారు. ఈ మేరకు పీఎంవో వెల్లడించింది.

2లో

## టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డు బ్రేక్.

**29 రోజుల్లోనే 50 లక్షలకు చేరుకున్న సభ్యత్వం**

**ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని క్యాడర్ కు లోకేశ్ పిలుపు**

**పార్టీలో సరికొత్త విధానానికి శ్రీకారం**

**కష్టపడే కార్యకర్తలకు రిఫరల్ సిస్టం ద్వారా గుర్తింపు**




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. పార్టీ స్థాపించిన గత 43 ఏళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా అతి తక్కువ సమయంలో అరకోటి సభ్యత్వం పూర్తయింది. గత నెల 26వ తేదీన ప్రారంభమైన సభ్యత్వ నమోదు


-మిగతా 2లో

## సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం: పవన్ కల్యాణ్

**పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

**ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

**టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న పవన్**




## నేను రాజీనామా చేయలేదు: నానా పటోలే

**మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఘోర పరాభవం**

**పీసీసీ చీఫ్ పదవికి నానా పటోలే రాజీనామా చేశారంటూ వార్తలు**

**ఆ వార్తల్లో నిజం లేదన్న పటోలే**



# సోలార్ పవర్ స్కామ్ కేసులో జగన్ టార్గెట్ అయ్యారా? ఏపీలో దర్యాప్తు సాధ్యమేనా?

2021లో ఏపీ ప్రభుత్వం 7 వేల మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్‌ను కొనడానికి రూ.1750 కోట్ల లంచం ఇచ్చారని..ఈ వ్యవహారంలో అప్పటి ఏపీ సీఎం ఉన్నారని ప్రస్తావించారు. దీని ఆధారంగా జగన్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టొచ్చా అన్న కోణంలో కూటమి ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా కోరినట్లు తెలుస్తోంది. జగన్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నర్ అనుమతి కోరాలని కూడా ఏపీ ప్రభుత్వం భావిస్తోందట.

**ముందడుగు వేయడం సాధ్యమేనా?**

జగన్ మీద యాక్షన్ తీసుకోవడానికి ఏపీ సర్కార్‌కు లీగల్‌గా ఎంతవరకు అవకాశం ఉందనేది ఇక్కడ హాట్ టాపిక్‌గా మారింది. అమెరికాలో నమోదైన కేసుల వ్యవహారం.. ఇష్యూ కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేలా సిచ్యువేషన్స్ కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో జగన్ మీద చర్యలకు ఏపీ ప్రభుత్వం ముందడుగు వేయడం సాధ్యమేనా అన్న చర్చ జరుగుతోంది.

సెకీతో పవర్ అగ్రిమెంట్లు చేసుకున్నాయి రాష్ట్ర ప్రభుత్వాలు. సెకీ కేంద్రప్రభుత్వ సంస్థ. ఒకవేళ ఏపీలో జగన్ మీద కేసు పెడితే సెకీ కూడా కార్నర్ అయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాదు అదానీ వరకు వ్యవహారం వెళ్లే చాన్స్ లేకపోలేదు. అలా జరిగితే కేంద్రప్రభుత్వం ఇరకాటంలో పడే పరిస్థితి ఉంటుంది. ఇలాంటి సిచ్యువేషన్స్‌లో ఏపీ సర్కార్ వేసే అడుగులు కీలకంగా మారనున్నాయి.

జగన్‌ను కార్నర్ చేయబోతే..సెకి, అదానీని కేసులో ఇన్వాల్వ్ చేయాల్సి ఉంటుందని అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ఎన్డీయేలో కీలకంగా ఉన్న టీడీపీ అంతదూరం వెళ్తుందా అనేదే ఇంట్రెస్టింగ్‌గా మారింది. అయితే ప్రస్తుతం కూటమి నేతల విమర్శలు చూస్తుంటే మాత్రం జగన్ అడ్డగోలుగా దోచుకున్నారని ఎక్స్‌పోజ్ చేయాలని ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది. దానికి ఆధారంగా యూఎస్‌లో నమోదైన కేసును ఎంగ్జామ్ పుల్‌గా చూపిస్తోంది.

అంతేకాదు జగన్, అదానీ మూడుసార్లు భేటీ అయ్యారని..ఆ మీటింగ్ వివరాలు ఎందుకు రహస్యంగా ఉంచారని ప్రశ్నిస్తోంది టీడీపీ. పవర్ పర్చేస్‌కు సంబంధించిన ఫైల్‌కు కేవలం ఏడు గంటల్లోనే ఆమోదం తెలిపారని ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి రూ.1.10 లక్షల కోట్ల విలువ చేసే విద్యుత్ కొనుగోళ్ల ఫైల్‌ను ఆర్థికశాఖ ఆఘమేఘాల మీద ఆమోదించిందని అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలు. దీనివెనుక ప్రభుత్వ పెద్దలు ఎంతగా ఒత్తిడి చేయకుంటే ఫైల్ అంత తొందరగా కదులుతుందో చెప్పాలంటూ క్వశ్చన్ చేస్తున్నారు.

**బాలినేని శ్రీనివాస్ హాట్ కామెంట్స్**

అయితే కూటమి నేతల ఆరోపణలకు బలం చేకూర్చేలా మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశం అవుతున్నాయి. పవర్ కొనుగోళ్ల ఫైల్ మీద సంతకం కోసం తనను అర్ధరాత్రి నిద్రలేపారని ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నాయి. మిడ్ నైట్ సంతకం పెట్టుమంటున్నారంటే ఏదో ఉందని గ్రహించే తాను సైన్ చేయలేదని తర్వాత క్యాబినెట్‌లో పెట్టి ఆమోదం తెలిపారని బాలినేని అంటున్నారు. అలా అగ్రరాజ్యంలో కేసు..బాలినేని వ్యాఖ్యలతో కూటమి నేతలు వైసీపీని, జగన్‌ను కార్నర్ చేస్తున్నారు.

అయితే పవర్ పర్చేస్ అగ్రిమెంట్ మీద ఏపీ సర్కార్ దర్యాప్తు చేయడం, పొలిటికల్‌గా..లీగల్‌పరంగా అంత ఈజీ కాదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. టీడీపీ ఎన్డీయేలో భాగంగా ఉండటంతో విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో కూటమి దూకుడుగా వెళ్లే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది. లీగల్‌గా కూడా అమెరికాలో కేసు ఉండటం..కేంద్రప్రభుత్వమే అదానీ మీద యాక్షన్ తీసుకోవడానికి ఎలాంటి స్టెప్ వేయకపోవడంతో..ఏపీ సర్కార్ చేసేదేం ఉండదని అంటున్నారు ఎక్స్‌పర్ట్స్.

ఇదంతా రాజకీయ, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్న ఇష్యూ అంటున్నారు. సో జగన్ కరప్షన్‌కు పాల్పడ్డారని ఎక్స్‌పోజ్ చేయడం తప్ప ఏపీ సర్కార్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశాలు తక్కువే ఉన్నాయంటున్నారు. కూటమి నేతలు మాత్రం పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ఫైల్ ఆమోదం ప్రాసెస్ తీరును హైలెట్ చేస్తున్నారు. అంత తొందరగా గంటల వ్యవధిలో ఆమోదం తెలిపారంటేనే ఏదో ఇలఖత మాఫియా జరిగిందని ఆరోపిస్తున్నారు. ఇలా ఓవరాల్ ఎపిసోడ్ చూస్తుంటే ఈ ఐదేళ్లు ఈ టాపిక్ పొలిటికల్‌గా డైలీ ఎపిసోడ్‌లాగే కొనసాగే అవకాశమే కనిపిస్తోంది.

# రూ.100కోట్లు మాకొద్దు

అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు.

దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.

**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం**

లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

# పోలీసులతో స్థానికుల ఘర్షణ, రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు



తారాకోట్ మార్గ్ నుంచి సాంజి ఛత్ మధ్య రూ.250 కోట్లతో రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీ మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ రోప్‌వేతో ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, యాత్రికులకు, ముఖ్యంగా వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని ఆలయ బోర్డు చెబుతోంది.

పోలీసులతో స్థానికుల ఘర్షణ, రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు

జమ్మూ: ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయానికి (%ఋఐంప్త్రఅశీ ణవజఆ వాప్త్రతీఆఅవ%) ట్రెక్ మార్గంలో ఆలయ బోర్డు ప్రతిపాదించిన రోప్‌వే ప్రాజెక్టు (%=శీజూవఋఎ జూతీశీయవష్‌%) స్థానికుల్లో అలజడి రేపుతోంది. ఇందువల్ల ఉపాధి కోల్పోతామని ఆందోళన చెందుతున్న స్థానిక దుకాణదారులు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు, కార్మికులు జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లా కత్రా బేస్ బేస్ క్యాంపు వద్ద పోలీసులతో సోమవారంనాడు ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రికత నెలకొంది. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు.

తారాకోట్ మార్గ్ నుంచి సాంజి ఛత్ మధ్య రూ.250 కోట్లతో రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీ మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ రోప్‌వేతో ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, యాత్రికులకు, ముఖ్యంగా వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని ఆలయ బోర్డు చెబుతోంది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల తమ జీవనోపాధి పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సాంప్రదాయక మార్గాన్ని బైపాస్ చేస్తూ ఈ ప్రాజెక్టు ఉండటం వల్ల తాము రోడ్లపై పడతామని అంటున్నారు. ఇందుకు నిరసనగా వందలాది మంది దుకాణదారులు, పోర్టర్లు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు బైఠాయింపు నిరసనలు జరుపుతున్నారు. 'భారత్ మాతా కీ జై' నినాదాలు హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారంనాడు ఆ ప్రాంతం గుండా సీఆర్‌పీఎఫ్ వాహనం వెళ్తుండగా నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో వాహనం అద్దం పగలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనిపై రియాసి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిస్థితి సవాలుగా నిలవడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారానికి నిరసనకారులతో అధికారులు మంతనాలు సాగిస్తున్నట్టు తెలిపారు.

కాగా, ప్రతిపాదిత ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని, దాని వల్ల ప్రభావితమయ్యే కుటుంబాలకు సరైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నిరసనకారులు 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చారు. అనంతరం మరో రోజు నిరసన కార్యక్రమాన్ని పొడిగించారు. కత్రాలో రోప్‌వే ప్రాజెక్టును తాము అనుమతించేది లేదని, మూడేళ్లుగా దీనికి వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని, గతంలో తమకు ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు రోప్‌వే ప్రాజెక్టుతో ఆలయ బోర్డు ముందుకు వెళ్తోందని షాప్‌కీపర్స్ అసోసియేషన్ నేత ప్రభాత్ సింగ్ తెలిపారు.

# జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత

## సమీక్షా సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ పుష్పలత, హాజరైన అధికారులు, కౌన్సిలర్లు


**జడ్చర్ల,** : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా పుష్పలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కార్యాలయంలో పూజ లు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్‌లు, అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.

**తాగునీటి సరఫరాపై సమీక్ష**

మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత, పట్టణంలోని వార్డుల్లో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. కొన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నీరు పది రోజులకోసారి సరఫరా అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. నీటి సరఫరా సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్ గౌడ్, చైతన్య చౌహాన్, శశికిరణ్, కుమ్మరిరాజు, జ్యోతికృష్ణారెడ్డి, చైతన్యగౌడ్ పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి



**పుట్టపర్తి టౌన,** ప్రజాఫిర్యాదులను సత్వ రం పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్ చేతన.. అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 215 మంది వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. వాటిని కలెక్టర్ స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదన్నారు. సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.

**దివ్యాంగుడి సమస్య పరిష్కారం**

కనగానపల్లి మండలం తల్లిమడుగు గ్రామానికి చెందిన సుకన్య, అశోక్ దంపతుల కుమారుడు నీలకంఠేశ్వర్ నడవలేని స్థితిలో కలెక్టరేట్‌కు వచ్చాడు. దీనిని గమనించిన కలెక్టర్ చేతన స్వయంగా వారి వద్దకెళ్లి సమస్యను ఆరాతీశారు. దివ్యాంగుడైన తమ కుమారుడి పింఛన ఏడాది క్రితం తొలగించారని విన్నవించారు. తక్షణమే పింఛన పునరుద్ధరించాలని కలెక్టర్ ఆదేశించారు.

**డీపీఓలో..**

**పుట్టపర్తిరూరల్** స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ)లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు 38 ఫిర్యాదులు సమర్పించారు. వాటిని ఎస్పీ రత్న స్వీకరించారు. తక్షణమే సంబంధిత అధికారులతో ఫోనలో మాట్లాడారు. ఫిర్యాదులను చట్టపరిధిలో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుగుతున్న టమోటా ధరలు..

**మదనపల్లె** : మదనపల్లె మార్కె ట్‌యార్డులో టమోటాల ధరలు నిత్యం పెరుగుతూ వస్తున్నాయి. సోమవారం మదనపల్లె మార్కెట్‌కు కేవలం 166 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే విక్రయానికి రావడంతో వ్యాపారుల మధ్య డిమాండ్ పెరిగి టమోటా ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. మార్కెట్‌లో మొదటి రకం టమోటా కిలో గరిష్టంగా రూ.56 పలుకగా, రెండో రకం టమోటా కనిష్టంగా కిలో రూ.32 ధర పలికింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా అనంతపురం, ఉత్తరాది రాష్ట్రాల్లో టమోటా దిగుబడి తగ్గిపోవడంతో వ్యాపారులు మదనపల్లె మార్కెట్‌వైపు వస్తున్నట్లు మండీ యజమానులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్‌కు ఈ వారంలో సరాసరిన ప్రతి రోజు 250టన్నుల టమోటా విక్రయానికి వచ్చింది. కాగా ఒక్కసారిగా 90 టన్నులు తగ్గిపోవడంతో కూడా టమోటా ధరలు పెరగడానికి కారణంగా చెప్పవచ్చు.



# ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

ప్రధాని తన పర్యటనలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయడంతో పాటు, పలు రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. మోదీ విశాఖ పర్యటన సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని భావించారు. ఈ సభ నుంచే ప్రధాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉంది.

ప్రధాని సభ కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్ లో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇప్పుడు పీఎంవో సమాచారంతో ఈ పనులు నిలిచిపోయినట్టు తెలుస్తోంది.

కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణ సంస్థలు చెబుతున్నాయి.

# టీడీపీ సభ్యత్వ నమోదులో రికార్డు బ్రేక్.

కేవలం 29 రోజుల వ్యవధిలో 50 లక్షల మార్కును దాటిపోయింది.

ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాజంపేట నియోజకవర్గం 93,299 సభ్యత్వాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కుప్పం 82,176, కళ్యాణదుర్గం 77,720, పాలకొల్లు 72,720, మంగళగిరి 65,899 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.

ఇదిలా ఉండగా, చాలాకాలం తర్వాత తెలంగాణలో సైతం ఈసారి సభ్యత్వ నమోదు పుంజుకోవడం శుభ పరిణామం. 100 రూపాయల సభ్యత్వంతో గతంలో రూ. 2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచారు.

గతానికి భిన్నంగా ఈసారి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టీడీపీ మెంబర్ షిప్ డ్రైవ్ కొనసాగుతోంది. లోకేశ్ ఆదేశాలతో పార్టీలో సరికొత్త రిఫరల్ సిస్టంకు శ్రీకారం చుట్టారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ముందు వరసలో నిలిచిన వారిని మంత్రి లోకేశ్ నేరుగా ఫోన్ చేసి స్వయంగా అభినందిస్తున్నారు. దీంతో శాసనసభ్యులు, రాష్ట్రస్థాయి నేతలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు.

రిఫరల్ సిస్టంలో కష్టపడిన కార్యకర్తను నేరుగా గుర్తించే విధానం అమల్లోకి తేవడంతో క్యాడర్ ఉత్సాహంగా పనిచేస్తోంది. తాజా విధానంలో బూత్ స్థాయిలో కూడా కార్యకర్తలు చేసిన ప్రతి పని కేంద్ర కార్యాలయంలో నిక్షిప్తమవుతుంది. ఏదేని పదవులకు అభ్యర్థులను ఎంపికచేసే సమయంలో సిఫారసులతో పనిలేకుండా నేరుగా గుర్తించి పదవులిచ్చే విధానం అమల్లోకి తెచ్చారు. ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పదవుల నియామకాల్లోనూ ఇదే విధానం అనుసరించారు.

# మాటిచ్చిన విధంగానే హైకోర్టు బెంచ్ కర్నూలులో పెడుతున్నాం

ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయనున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో కర్నూల్ బార్ అసోసియేషన్ తరుపున న్యాయవాదులు మంత్రి టి.జి భరత్‌ను కలిశారు. కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయడం పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒకటి తర్వాత మరొకటి నెరవేర్చుతున్నారన్నారు. ఇందులో భాగంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేసేందుకు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారన్నారు. గత ప్రభుత్వం హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పినా చేయలేకపోయిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ప్రక్రియ ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని ఆయన న్యాయవాదులను కోరారు. మంత్రిని కలిసిన వారిలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణమూర్తి, స్టేట్ బార్ అసోసియేషన్ సభ్యులు రవి గువేరా, జయరాజు, సీనియర్ న్యాయవాది జహంగీర్ బాషా, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ సింగ్, బీజేపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, న్యాయవాదులు ఓంకార్, షాహుద్దీన్, శాంతకుమార్, అయ్యస్వామి, జయసింహ, శ్రావన్, తేజస్విని, తదితరులు ఉన్నారు.

# వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతిపై స్పందించిన కవిత

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసిందని, కన్నతల్లికి కడుపు కోత మిగిల్చిందని కవిత మండిపడ్డారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురై 20 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణ వార్త తనను ఎంతగానో కలచి వేసిందన్నారు.

నాడు తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా, పదకొండు నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసిందని ఆరోపించారు. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలేనని కవిత ధ్వజమెత్తారు.

# 7 ట్రాక్టర్లు, ఎక్సకవేటర్ సీజ్

## తహసీల్దారు కార్యాలయంలో సీజ్‌చేసిన ట్రాక్టర్లు, ఎక్సకవేటర్



**ంబద్వేలుటౌన్,** మున్సిపాలిటీ పరిధిలోని బయనపల్లె చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న 7 ట్రాక్టర్లను, ఒక ఎక్సవేటర్‌ను తహసీల్దార్ ఉదయభాస్కరరాజు సీజ్ చేశారు. గత కొద్ది రోజులుగా మట్టిమాఫియా రెచ్చిపోయి చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సోమవారం తహసీల్దార్ తన సిబ్బందితో బయనపల్లె చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించే సమయంలో ఒక ఎక్సవేటర్‌ను, 7 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఆ ఊరికి పల్లెపండుగే

**పలాస,** మొత్తం 500 ఓట్లు ఉన్న గ్రామానికి రూ.35 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఊరు మొత్తం సిమెంట్ రహదారులు నిర్మించారు. ఆ ఊరి పేరు రాజగోపాలపురం. పలాస మండలంలో ఉంది. దీంతో మట్టిరోడ్లులేని గ్రామంగా ఆఊరు మారిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రాజగోపాలపురం గ్రామానికి రూ.35 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు వచ్చేలా కృషి చేశారు. రహదారుల నిర్మాణానికి అక్టోబరు 20వ తేదీన భూమిపూజ చేశారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా సమావేశమై ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా గడువుకు ముందే పనులు చేయాలని తీర్మానించారు. కాలువలు, రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించారు. స్థానిక యువకులు, టీడీపీ, వైసీపీ నాయకులు ఏకమై గ్రామాభివృద్ధికి చర్యలు చేపట్టారు. వెయ్యి మీటర్ల రహదారి పనుల పూర్తికి మూడు నెలలు గడువు ఉండగా.. 20 రోజుల్లోనే పూర్తి చేశారు. ప్రస్తుతం రాజగోపాలపురంలో ఏ కాలనీకి వెళ్లినా సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయి. వారం క్రితం కలెక్టర్ స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు గ్రామానికి వచ్చి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఏం కావాలని అడిగారు. కాలువలు, అమ్మవారి ఆలయం వరకు రోడ్డు కావాలని గ్రామస్థులు కోరడంతో తక్షణం రూ.20 లక్షలతో అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ డీఈఈ రవికుమార్‌ను ఆదేశించారు.

# ప్రజా వేదికలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి.

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూర్ నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** ప్రజా సమస్యలపై ప్రజావేదిక లో ప్రజలు విన్నవించిన పలు సమస్యలను పరిష్కారం చేసే వేదికగా దోహదపడుతుందని ఎమ్మెల్యే గీత జయసూర్య అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోనే తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల ప్రజా వేదిక తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై ప్రజా వేదికలో ప్రజలు విన్నవించిన పలు సమస్యలను వాటి పరిష్కారానికి అధికారులకు సూచించారు. ప్రజా వేదికకు వచ్చిన ప్రజలు విద్యుత్ సౌకర్యనికి సంబంధించిన, ఇంటి స్థలాలు, భూ సమస్యలు సంబంధించిన పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో విన్నవించారు. ప్రజా వేదికలో ప్రజలు పలు సమస్యలపై ఇచ్చిన అర్జీలను విచారించి వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, హౌసింగ్ డి ఈ,వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు మరియు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కేంద్రాలును స్వదివినియోగం చేసుకోవాలి. ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా నవంబర్25పల్లె వెలుగు న్యూస్** ప్రజల సౌలభ్యం కోసం గ్రామంలో గ్రామ సచివాలయంలోని మొబైల్ ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆధార్ కార్డ్ అప్ డేటాను వేగవంతం చేయాలని సూచించారు . మెరుగ్గా సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాల సేవలు స్వదివినియోగం చేసుకోవాలని తెలిపారు.సచివాలయ పరిధిలోని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు నిర్ణయించిన తేదీల్లో ఆధార్ కేంద్రంలో పుట్టిన తేదీ,చిరునామా,ఫోన్ నెంబర్, అప్డేట్లను చేసుకొనుటకు సరైన ఒరిజినల్ పత్రాలను తీసుకొని రావాలన్నారు. ఆధార్ కేంద్రాలు జూపాడుబంగ్లా లో ఏపీ మోడల్ స్కూల్ లొ26,27 తేదీల్లో,గవర్నమెంట్ హై స్కూల్లో28, 29 వరకు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మురళీకృష్ణ తెలిపారు .

# మస్జీద్లో చోరి

**కొత్తపల్లి:నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** మండలంలోని శివపురం గ్రామంలోని మస్జీద్లో చోరి జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని శివపురం గ్రామంలో చిన్నపేటలోని మస్జీద్ సోమవారం తెల్లవారు జామున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని స్థానికులు చెబుతున్నారు. దుండగులు మస్జీద్ ఉంచిన గ్యాస్ సిలిండర్, ఒక బియ్యం బస్తాను చోరికి తెగబడినట్లు గ్రామప్రజలు చెబుతున్న. వీటి విలువ సుమారు రూ.5వేలు ఉండవచ్చునని తెలుపుతున్నారు. ఇది ఇలా ఉండగా వరుస దొంగతనాలతో ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారు. నిన్నటికి నిన్న ఎదురుపాడు గ్రామంలో ఓ రైతు కల్లంలో ఉంచిన ఉల్లిగడ్డల బస్తాలను దొంగలించిన ఘటన మరవ ముందే మస్జిద్ దొంగతనం జరగడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సంబంధిత అధికారులు ఈ వరుస దొంగతనాలపై నిఘా ఉంచి అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా ఎన్నికైన న్యాయవాది రామలింగయ్య



**పల్లె వెలుగు న్యూస్నవంబర్ :25** డోన్ పట్టణం లో సీనియర్ న్యాయవాది వీ రామలింగయ్య డోన్ మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా ఎన్నికైన సందర్భంగా డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు గత 30 సంవత్సరాలుగా కోర్టులో సేవలందిస్తూ నిస్వార్థంగా పనిచేస్తూ టిడిపి పార్టీకి సేవలందిస్తున్న రామలింగయ్య ఎంపిక పట్ల న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత భావంగా రామలింగయ్య ఎంపికకు సహకరించిన స్థానిక డోన్ ఎమ్మెల్యేజయ సూర్య ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ఇల్లు లేని న్యాయవాదులకు ఇంటి స్థలాలు మరియు గృహాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కోరారు. ఈ కార్యక్రమంలో డోన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఉల్లిగడ్డ బస్తాల దుండగులు

- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**కొత్తపల్లి: నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస** మండలం లోని ఎదురుపాడు గ్రామంలో శనివారం వేకువజామున బోయ రాముడు కళ్ళం దొడ్డిలో ఆరబెట్టిన ఉల్లిగడ్డలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో లో కేసు నమోదు చేయబడింది ఈ కేసు లో దర్యాప్తు జరుగుతున్నడంతో సోమవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు ఎస్సై ఎం కేశవ వారి సిబ్బందితో బావాపురం క్రాస్ రోడ్డు వద్ద దొంగిలించబడిన ఉల్లిగడ్డ బస్తాలను ఆటో లో తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పట్టుకున్నరు వడ్డే మధు, షేక్ షాకీర్ ఇద్దరిదీ కర్నూలు టౌన్ ఒక్కరిది ఎదురుపాడు గ్రామానికి చెందిన పూసలపాటి వెంకటేశ్వర్లు ను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఐదు సంచుల ఉల్లిగడ్డలను వాటి విలువ(10,000). మరియు బజాజ్ ఆటో ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు: మంత్రి టి.జి. భరత్






## ఎస్.ఏ.పి. క్యాంపు వద్ద నూతన రహదారి పరిశీలన

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ...నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. సోమవారం ఎస్.ఏ.పి. క్యాంపులో నూతన రహదారి నిర్మించనున్న ప్రదేశాన్ని మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బళ్ళారి చౌరస్తా కూడలిలో ట్రాఫిక్ తగ్గేందుకు, హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలను కొత్త బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా ఎస్ఏపి క్యాంపు మీదుగా కొత్త రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 40 అడుగుల వెడల్పు, 116 మీటర్ల పొడవుతో రహదారికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కిడ్స్ వరల్డ్ సర్కిల్ నుండి ఉస్మానియా కాలేజీ, బుధవారపేట మీదుగా కలెక్టరేట్ వరకు, అలాగే అంబేద్కర్ సర్కిల్ నుండి రాఘవేంద్ర స్వామి మఠం వరకు రహదారుల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ ఆలయం నుండి జమ్మిచెట్టు వరకు హంద్రీ నది తీరాన బంక్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, డిఎస్పీ మాహాబూబ్ బాష, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ -19 ఫెన్సింగ్ క్రీడలను విజయవంతం చేయండి

### నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.



**నంద్యాల ప్రతినిధి నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలో ఈ నెల 26 నుండి 28 వరకు స్థానిక డి.ఎస్.ఏ ఇండోర్ స్టేడియం, పద్మావతి నగర్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 19 బాల బాలికల రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడలు నిర్వహించబోతున్నట్లు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు నంద్యాల ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వాహక కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ 13 జిల్లాల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు కోచ్ లు మరియు మేనేజర్లు 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు టెక్నికల్ సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు చక్కటి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వచ్చిన క్రీడాకారులకు బాలికలకు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల నంద్యాల నందు, బాలురకు కె.ఎన్.ఎం మున్సిపల్ పాఠశాల నంద్యాల నందు వసతి సౌకర్యము ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ క్రీడలు నిపుణులైన శాప్ ఫెన్సింగ్ కోచ్ ల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని దీనికి సంబంధించి శాప్ నుండి 6 గురు కోచ్ లను డిప్యూట్ చేసుకున్నామని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ భుజంగరావు, ఫిజికల్ డైరెక్టర్లు భరత్ రెడ్డి,నాగరాజు,రాజేష్, ఓబులేసు, మహబూబ్ బాషా,కవిత, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి





## - జేసీ డాక్టర్ నవ్యను కలసి వినతి పత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నేతలు

**కర్నూలు,పల్లె వెలుగు న్యూస్** కర్నూలు జిల్లాలో వివిధ పత్రికలు, చానల్స్ లో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 60 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) జాతీయ సమితి సభ్యులు జీ కొండప్ప, కే నాగరాజు ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు హరికిషన్, సురేష్, సుంకన్న, ఖలీల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శులు శివ, అవినాష్ జేసీ డాక్టర్ నవ్య ను కోరారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో జేసీని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జేసీ తో మాట్లాడుతూ... కర్నూలు జిల్లాలో సుమారు 400 మందికి పైగా జర్నలిస్టులు వివిధ పత్రికలు, చానల్స్ లో పని చేస్తున్నారన్నారు. అయితే చాలా మంది జర్నలిస్టులు చాలీ చాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, సమస్యలను ఎప్పటికప్పుడు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో తమ పిల్లలకు సరైన విద్యను అందించలేని పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. గతంలో ఉన్న కలెక్టర్లు జర్నలిస్టులకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో చదివే జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 60 శాతం రాయితీ ఇవ్వాలని గతంలో పనిచేసిన కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే ఈ సారి సర్క్యులర్ జారీ చేయకపోవడం తో జిల్లాలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఫీజు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక జిల్లాలు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో ఉచిత విద్య, సగం ఫీజు రాయితీ ఇవ్వాలని సర్క్యులర్లు ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో మాత్రం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొత్తం ఫీజులు 60 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా సర్క్యులర్ ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన జేసీ డీఈఓ సామ్యూల్ పాల్ ను పిలిచి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. దీనిపైన స్పందించిన డీఈఓ వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ లభించే విధంగా సర్క్యులర్ ఇస్తామని చెప్పారు. జేసీ ని కలసిన వారిలో ఎమ్మిగనూరు తాలూకా అధ్యకుడు శ్రీనివాస్ నాయుడు, నాయకులు రామయ్య, భాస్కర్, మురళీ, రంగ, మల్లికార్జున, చాంద్, గంగాధర్, ఫోటో గ్రాఫర్ రఫీ, కెమెరామెన్లు రాజు, రఫీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చివరి కార్తీక సోమవారం పూజలు

### -సంగమేశ్వరంలో కొలన్నలతో అలరించిన భక్తులు



**కొత్తపల్లి: నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** కార్తీకమాసం చివరి దశకు చేరుకుంది. సోమవారం చివరిసోమవారం కావడంతో భక్తులు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి దేవి ఆలయాలను సందర్శించారు. కొలనుభారతిదేవి ఆలయంలో సరస్వతిదేవి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అదేవిధంగా రెండు తెలుగురాష్ట్రాలనుంచి వచ్చిన భక్తులు సంగమేశ్వరంలో భక్తిశ్రద్ధలతో చివరి కార్తీక సోమవారం పూజకార్యక్రమాలు చేసుకున్నారు. కృష్ణానదిలో పున్యస్నాలతో సంగమేశ్వరం పుష్కరఘాట్ కిక్కిరిసి పోయింది. అదేవిధంగా ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో కొలన్నలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య కార్తీక మాస పూజలు జరుపుకున్నారు.



# రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా..

**నంద్యాల జిల్లా బ్యూరో :- నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** స్థానిక నంద్యాల పట్టణంలోని మూలమఠంలో వెలసిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి, దేవస్థానం పరిధిలో ఆదివారం రెడ్డి సేవా సంఘం రెడ్ల సేవా సంఘం నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్. వి. సుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన కార్తిక వనభోజన మహోత్సవం కార్యక్రమంలో న్యూ ప్రభాకర్ ఆర్కెస్ట్రా వారి ఆధ్వర్యంలో స్వర్గీయ సినీ గాయకులు రామకృష్ణ వారి కుమారుడు ప్రముఖ సినీ హీరో , సీరియల్ ఆర్టిస్ట్, గాయకుడు సాయికిరణ్ ఆలపించిన గానామృతంలో తన్మయత్వంలో ఓలలాడారు. అంతేకాకుండా జబర్దస్త్ గాలిపటాల సుధాకర్ కామెడీ జోక్స్, పాటలతో, టీవీ డాన్సర్స్, మరియు సీనియర్ గాయకుడు సి. ప్రభాకర్ సార్, యువ గాయకుడు సి .సాయి రతన్, సీనియర్ గాయకురాలు కర్ణాటక సంగీతం విధ్వంసరాలు జి. కళ్యాణి మేడం, యువ గాయని మనీ, పరిపూర్ణ అంతేకాకుండా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు డాన్స్ మాస్టర్ సతీష్ నేతృత్వంలో చిన్నారులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి గేయాలకు నృత్యాలు, ఆధునిక నృత్యాలు కార్యక్రమాలు నంద్యాల పట్టణ మరియు గ్రామీణ పరిసర ప్రాంతాలలో ప్రజలు అభిమానులు , కార్యక్రమాన్ని వీక్షించి పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సేవ సంఘం కార్తీక వనభోజనం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, ఎన్ హెచ్. రెడ్డి. టిడిపి మార్క్ ఫీడ్ సభ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాదులు తాతిరెడ్డి తులసి రెడ్డి, మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా ఈ కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమం జరుపుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందని, రెడ్ల లో ధనికులు ఉన్నారు, పేదరికం కలవారు ఉన్నారని, రెడ్లను ఆశ్రయించుకున్న వాళ్లకి న్యాయమే జరుగుతుందని అన్యాయం జరగదని, రెడ్లు ఎవరికైనా సహాయం చేయాలనే ప్రవృత్తి కలవారనీ పూర్వం నుంచి వస్తున్నటువంటి ఈ కార్యక్రమం చేయాలంటే ఒక రెడ్ల వల్లనే అవుతుందని, ప్రతి ఒక్క పేదవారికి సహాయం చేయడంలో రెడ్ల వంశీయులు ముందంజలో ఉంటారని, ఆయన తెలిపారు. అనంతరం ఆర్ వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో రెడ్ల కుటుంబీకులు మరియు ఇతర అన్ని కుల, కుల, మత బేధం లేకుండా , వనభోజన కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బాధితులకు సహాయ నిధి చెక్కు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందజేత.

**నందికొట్కూరు నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** పట్టణంలోని లింగం వీధికి చెందిన కురుకుంద మాధవికి సీఎం సహాయనిధి కింద మంజూరైన 73,730 రూపాయల చెక్కును నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం వారి గృహమునకు వెళ్లి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సల కోసం సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందన్నారు. కుటుంబంలో కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం కలత చెందుతుందని, అలాంటి వారికోసం మెరుగైన వైద్య సదుపాయం కోసం ముఖ్యమంత్రి నిధి కింద సహాయం చేస్తూ ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్ల రబ్బాని, కౌన్సిలర్స్ మందాడి వాణి, జాకీర్ హుస్సేన్, చిన్న రాజు,టిడిపి నాయ కులు మంద్రా సురేంద్ర నాథ్ రెడ్డి, మందాడి రవీంద్రారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భరత్, సనా అబ్దుల్లా, పి రమేష్, ఆర్ట్ శ్రీను వాసులు, బ్రహ్మయ్య, వేణు, కళాకర్,మహిళా అధ్యక్షురాలు మీనాక్షి దేవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్నూలు మునిసిపల్ టౌన్ ప్లాన్ అధికారులపై చర్యలు తీసుకోండి.







## రాయలసీమ యువజన పోరాట సమితి నాయకులు జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**కర్నూలుపల్లె వెలుగు న్యూస్**....ఈ సందర్భంగా రాయలసీమ యువజన పోరాట సమితి నాయకలు వి.వి.నాయుడు, ఎ. రామిరెడ్డి లు మాట్లాడుతూ కల్లూరు గ్రామ రెవెన్యూలోని విఠల్ నగర్ లో అగ్రసేని రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత బి.కె.సింగ్ తిరుమల గిరి వెంచర్ పేరుతో ల్యాండ్ కన్వర్షన్ లేకుండా, ఎటువంటి వెంచర్ అప్రువల్స్ లేకుండా హంద్రీనది భూమి మరియు దేవాదాయ భూములలో అక్రమంగా నిర్మాణాలు చేస్తే ఆ అక్రమ నిర్మాణాలకు కర్నూలు మునిసిపల్ టౌన్ ప్లాన్ అధికారులు పూర్తిగా సహకరించారన్నారు. బఫర్ జోన్ 50 మీటర్లు దూరం కాకుండా ఏకంగా హంద్రీనదిలోని సర్వేనెంబర్: 470%దీ%లో అక్రమ నిర్మాణాలకు పొజిషన్ కు సంబంధం లేని ఫ్రాడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు టౌన్ ప్లాన్ అధికారులు అప్రువల్స్ ఇవ్వడం అధికారుల అక్రమాలకు పరాకాష్ఠ అన్నారు. ఈ వెంచర్ లో 91 ఇండ్లు నిర్మాణం చేయగా హంద్రీనదిలో 16 ఇండ్లు, బఫర్ జోన్ లో 46 ఇండ్లు నిర్మాణం చేసారన్నారు.హంద్రీనదిలోని అక్రమ నిర్మాణాలు గత కలెక్టర్ పడగొట్టమని ఆర్డర్ ఇచ్చి ఏడాదిన్నర దాటినా చర్యలు తీసుకోకపోవడం మానేసి పెద్ద మొత్తాలలో లంచాలు తీసుకొని నిర్మణాలకు అప్రువల్స్ ఇవ్వడం దుర్మార్గమైన చర్యా అని అన్నారు. పైగా హైకోర్టులో కేసు ఉంది అని పై అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. స్టే కోసం బిల్డర్ రెండు సార్లు హైకోర్టు ను సంప్రదించగా కోర్టు ఎటువంటి స్టే ఇవ్వకుండా కేసును డిస్పోస్డ్ చేసి చర్యలపై అధికారులకే అప్పజెప్పిందన్నారు. హంద్రీనది మరియు బఫర్ జోన్ లో నిర్మణాలు కర్నూలు నగర ప్రజల ప్రాణాలతో చెలగాటం అన్నారు. కావున నదులు,వాగులు,దేవాలయ భూములు,వక్ఫ్ భూములతో వ్యాపారం చేస్తున్న అగ్రసేని బిల్డర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి సహకరిస్తున్న అధికాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. జె.సి. స్పందిస్తూ మునిసిపల్ కమీషనర్ కి చెప్తూ త్వరగా చర్యలు తీసుకోండి అని చెప్పారన్నారు. చర్యలు జరిగేవరకు ఆందోళనలు ఆపమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.వసంత్, విజయ్ , మధు, పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...





## కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .
## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 107 ఫిర్యాదులు .

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 107 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం కు వెళ్ళే రోడ్డు లో మూడున్నర ఎకరాల పొలం కు రూ. 20 లక్షలు కట్టాము. డబ్బులు తీసుకున్న ఆంజనేయులు మరియు కొందరు వ్యక్తులు కలిసి మోసం చేశారు. పొలం పాసు పుస్తకాలు ఇవ్వకుండా, పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా, వేరే వారికి అమ్మి వేసి మోసం చేశారు. నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని న్యాయం చేయాలని కర్నూలు , చిత్తారి వీధికి చెందిన విజయకుమార్ ఫిర్యాదు చేశారు.

2) నా భర్త ఇమ్మానుయ్యేల్ బొంబాయిలో పని చేస్తున్నాడు. ఆస్తి కోసం ఆశ పడి నన్ను పెళ్ళి చేసుకున్నాడు. 2 నెలలు మాత్రమే నాతో కాపురం చేశాడు. నా భర్త పేరు మీద ఆస్తి వచ్చింది. తర్వాత నన్ను బొంబాయి నుండి పంపించి మోసం చేశాడని న్యాయం చేయాలని ఆదోని, మండి మెట్ట కు చెందిన రూప ఫిర్యాదు చేశారు.

3) నాకు ముగ్గురు కూమారులున్నారు. నన్ను సరిగ్గా పట్టించుకోవడం లేదు. బాగా చూసుకుంటామని నా దగ్గర ఉన్న డబ్బులు తీసుకున్నారు. దర్గా కు వెళదామని తీసుకెళ్ళి గుట్టపాడు గ్రామంలో బంధువుల ఇంటి దగ్గర వదిలి పెట్టి వెళ్ళి పోయారని నాకు న్యాయం చేయాలని ఓర్వకల్లు గ్రామంకు చెందిన బాహార్ బీ ఫిర్యాదు చేశారు.

4) నాకు ముగ్గురు కూమార్తెలు ఉన్నారు. నా ముగ్గురు కుమార్తెలతో పాటు నన్ను కలిపి ఇంటి ఆస్తి లో 4 వాటాలు చేశారు. నా కుమార్తెలు గోపిలక్ష్మీ, భూ లక్ష్మీ, మేన మామ రాముడు కలిసి నాకు ఇంటిలో ఆస్తి వాటా లేదని మోసం చేస్తున్నారని బయటకి వెళ్ళపోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన చిన్నమ్మ ఫిర్యాదు చేశారు.

5) నాకు ఇద్దరు కూమారు లున్నారు. 8 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నాను. పండించిన పంటను, ఇంట్లో డబ్బులు తీసుకొని వెళుతున్నారు. మద్యం సేవిస్తూ, అల్లరి పనులు చేస్తూ మమ్మల్ని ఇంటిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఎమ్మిగనూరు, రాళ్ళదొడ్డి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు.

6) కర్నూలు, నన్నూరు పంచాయితిలో ఉన్న స్నేహా గ్రీన్ సిటి లో నేను 2 ప్లాట్లను రూ. 14 లక్షలకు కొనుగోలు చేశాను. 3 నెలల క్రింద నా ప్లాట్ల నెంబర్ లు తీసి వేసి స్నేహా గ్రీన్ సిటి కి చెందిన సిద్దయ్య దున్ని నాడని వేరే వారికి అమ్మి మోసం చేయాలని చూస్తున్నాడని అనంతపురం జిల్లా, గుంతకల్ కు చెందిన శ్రీనివాస రెడ్డి ఫిర్యాదు చేశారు.



7) కర్నూలుకు చెందిన నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మధ్యవర్తిగా ఉంటూ ఒక పొలాన్ని రూ.58 లక్షల 55 వేల కు ఇప్పిస్తానని చెప్పి, డబల్ రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేశాడని, మా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు, పొలం ఇప్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, వాసు నగర్ కి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ ఇబ్రహీం పాల్గొన్నారు.

# ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూడాలి





## అర్జీలు ఏట్ టు వ్యూ పెండింగ్ ఉండకూడదు
## జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** .ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఏ ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు..ఏట్ టు వ్యూ (%వ్ శీ ఎఱవష%) కు సంబంధించి 93 అర్జీలు ఇంకా చూడాల్సి ఉందని అందులో రెవెన్యూకు సంబంధించి 55 అర్జీలు ఎక్కువ శాతం పెండింగ్ లో ఉన్నాయని వెంటనే అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. అదే విధంగా పోలీసు శాఖకు సంబంధించి కూడా 30 అర్జీలు ఇంకా ఓపెన్ కూడా చేసి చూడలేదని సంబంధిత అధికారి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ పోలీసు అధికారులను సూచించారు. అదే విధంగా రీఓపెన్ కేసులకు సంబంధించి రెవెన్యూలో 10, పోలీసు శాఖలో 5 పెండింగ్ ఉన్నాయని వాటిపై ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రీఓపెన్ కేసులకు సంబంధించి ఆదోని ఆర్డీఓ 5, పత్తికొండ ఆర్డీఓ 3, పంచాయతీ రాజ్ ఈఈ ఆదోని 2, ఎమ్మిగనూరు రూరల్ 2, ఆర్ అండ్ బీ ఎస్ 2, మున్సిపల్ కమీషనర్ ఆదోని, పంచాయతీ రాజ్ ఎస్ఈ, డిఐజి, ఎస్హెచ్ఓ ఆదోని, దేవాదాయ శాఖ, కోడుమూరు సర్కిల్ వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

గ్రీవెన్స్ ఆడిట్ చేసిన కేసులు పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని అధికారులు వారి లాగిన్ లో వెరిఫై చేసి పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

సిఎం గ్రీవెన్స్ కు సంబంధించి జిల్లాలో ఇంకా 17 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అందులో పత్తికొండ ఆర్డీఓ 5, కర్నూలు ఆర్డీఓ 4, సబ్ కలెక్టర్ ఆదోని 4, సహాయ కమీషనర్ దేవాదాయ, జిల్లా రిజిస్ట్రార్, కర్నూలు డిఎస్పీ, ఐసిడిఎస్ కర్నూలు వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసిన మంత్రి సవిత



**అనంతపురం చీప్ బ్యూరో నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫైడేటి నందు 33/11%ఖు% విద్యుత్ ఉపకేంద్రం కురాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత భూమి పూజ చేశారు.ఈ సబ్ స్టేషన్ ద్వారా సుమారు 11 గ్రామాలలో గల 2,596 గృహ మరియు వాణిజ్య మరియు 870 వ్యయసాయ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మరియు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి వీలు అవుతుందని ఈ నూతన 33/11%ఖు% విద్యుత్ ఉపకేంద్రం 5 %వీవూ% సామర్థ్యం తో సుమారు 3.5 కోట్ల రూపాయల ఖర్చుతో 100 రోజుల లోపల పని పూర్తి అవడానికి ప్రణాళిక సిద్ధం చేశామని అంతేకాకుండా, పైడేటి పరిసర ప్రాంతాలలో గల సుమారు 11 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం వీలు అవుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప ఆర్డీవో ఆనందరావు ఎస్ ఈ సురేంద్ర డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మరియు డి ఈ భూపతి విద్యుత్ శాఖ మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు




**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ......ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు వచ్చాయి. ఫిర్యాదుదారులను సమస్యలు అడిగి తెలుసుకున్న కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. ఉల్చాల రహదారిలోని వంశీ హోమ్స్ నందు తాగునీటి పైప్‌లైన్ లేదని, ఎల్ పేట నుండి పైపులైన్ పొడిగించాలని స్థానికులు బి.శ్రీదేవి, డి.సీతరామయ్య, ఎం.కొండయ్య, యం.ఎస్. రెడ్డి తదితరులు కోరారు.
2. చాంద్ టాకీస్ సమీపంలో స్కంద కాంప్లెక్స్ వెనుక భాగంలో పరిసరాల ప్రజలు చెత్త వేస్తున్నారని బి.రంగస్వామి విన్నవించారు.
3. చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని బృందావన్ కాలనీ, 39వ వార్డు మమత నగర్ నందు సిసి రోడ్లు, కల్వర్టు, డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సంపత్ కుమార్, జగదీష్, నాగేశ్వర్లు అర్జీ ఇచ్చారు.
4. జోహరపురం డంప్ యార్డు వద్దనున్న మణికంఠ హోమ్స్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు టీ.వీ. రామకృష్ణయ్య విన్నవించారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రాసాద వితరణ కార్యక్రమం.

**బేతంచెర్ల నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్** . బేతంచెర్ల పట్టణం లోని శేషారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆస్పత్రి ) నందున్న పేషంట్లకు, గర్భిణీలకు, ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన ప్రజలకు బేతంచెర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, మాచినేని నాగ మణేంద్ర రాజు సహాయ సహకారంలతో అన్న ప్రసాద వితరణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూరా మధు సుధాకర్ రెడ్డి, సాంబ శివా రెడ్డి, వలి బాష, రామ కృష్ణా రెడ్డి లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సామూహిక కేదారగౌరీవ్రతాలు







ధర్మప్రచారంలో భాగంగా ఉచిత కేదారగౌరీవ్రతాలు

సామూహిక కేదారగౌరీవ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం

రెండు విడతలుగా సామూహిక కేదారగౌరీవ్రతములు

సామూహిక కేదారగౌరీవ్రతంలో పాల్గొన్న దాదాపు 1300 మందికిపైగా భక్తులు

వ్రతములో పాల్గొన్న వారందరికీ రవికవస్త్రం, వృక్షప్రసాదం, పుస్తక ప్రసాదాల అందజేత

వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్నప్రసాదాల ఏర్పాట్లు

శ్రీశైలం నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ దేవస్థానం కార్తీక నాల్గవ సోమవారమైన (25.11.2024) దేవస్థానం ఉచిత కేదారగౌరీ వ్రతాలను నిర్వహించింది.

ఆలయప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో జరిగిన ఈ కేదారగౌరీవ్రతాలు రెండు విడతలుగా అనగా ఉదయం గం. 7.30లకు మరియు గం. 9.30లకు నిర్వహించడం జరిగింది.

ఈ రోజు జరిపించబడిన ఈ సామూహిక కేదారగౌరీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 376 మంది చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. అదేవిధంగా దాదాపు 960 మంది ఇతరులు కూడా వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది.

కార్యక్రమములో దేవస్థానం ఉపకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, సహాయ కమీషనర్ ఈ. చంద్రశేఖరరెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా పలువురు ఐ.టి.డి.ఏ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

కాగా స్థానిక చెంచు గిరిజనులతో పాటు నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్ళగడ్డ, పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, ప్రకాశం జిల్లాలోని దోర్నాల, చింతల, మర్రిపాలెం, చిలకచెర్లగూడెం, బండంబావి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

చెంచు భక్తులను ఎంపిక చేయడములో స్థానిక గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) అధికారులు పూర్తి సహాయ సహకారాలను అందజేసారు.

ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే భక్తుల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.



## జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం కోసం మండల స్థాయి కార్యక్రమం



కర్నూలు ,పల్లె వెలుగు న్యూస్ ..కల్లూరు మండల మహిళా సమాఖ్య ఆఫీస్ నందు

జెండర్ అంశాల పైన అనగా జండర్ ఆధారిత హింస నిర్వచనం, హింసాత్మక రూపాలు, అందుబాటులో ఉన్న చట్టాలు, ప్రభుత్వ పథకాలు, మానవ అక్రమ రవాణా నుండి ప్రభావితమైన మహిళలు మరియు పిల్లలకు గుర్తింపు, హింసకు వ్యతిరేకంగా పోరాటానికి స్వయం సహాయక సంఘాలు సమాఖ్యల పాత్రలు మరియు బాధ్యతలు మరియు వివిధ శాఖలతో సమన్వయం పై అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 25 నవంబర్ నుండి 23 డిసెంబర్ వరకు చేయాలని ప్రభుత్వం ఆదేశించినందున కార్యచరణ రూపొందించి ముందుకు తీసుకొని వెళ్ళాలని ఎంపీడీవో తెలియజేశారు.గ్రామాలలో జెండర్ ర్యాలీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీని బలోపేతం చేయడం స్వయం సహాయక సంఘాల చేత జెండర్ ప్రచారం చేయడం వంటివి చేయాలని ఏపీఎం భోగాపుష్పవతి తెలియజేశారు .బాల్యవివాహాల నిర్మూలన, స్కూలు డ్రాప్ ఔట్స్ నిర్మూలన, కేవలం బాలికల హాస్టల్స్ అందుబాటు అంటే విషయాలు ఐ సి డి ఎస్ సూపర్వైజర్.తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏ ఎస్ ఐ ఉలిందకొండ, ఏపీఎం, సీసీలు, మరియు వివోఏలు, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద భాధితులకు నిత్యవసర సరుకులు అందజేత



మహానంది . నవంబర్ 25 ,పల్లె వెలుగు న్యూస్ మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో రెండు వారాల క్రిందట షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు గుడిసెలు కాలిపోయి మంటలు చెలరేగి సిలిండర్లు పేలి మొత్తం దగ్ధమై రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. ఈ సమాచారం తెలుసుకున్న నంద్యాల సేవా సమితి అధ్యక్షుడు సద్దాం కార్యదర్శి భరత్ రెండు కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల సేవా సమితి అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ ఇందుకు సహకరించిన దాతలు రవి కి మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర ఫాస్ట్ ఫుడ్ కిరణ్, సిద్దు, ఆర్ఎంపీ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో కార్తీక వనభోజనం.



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం చాగలమ గ్రామదేవత గుడి వద్ద కార్తీకమాస కార్తిక వనభోజన మహోత్సవాన్ని బలిజ సంఘం నాయకులు జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎమ్మెస్ అన్సర్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వనభోజనంలో పాల్గొన్న భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జెట్టి కుమార్, గాంధీ, బారిక్ చామల్ భాష, మాబులాల్, జల్సా గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## పంట బీమాతో రైతులకు రక్ష...

ముమ్మరంగా వరి కోతలు...

ఏవో పవన్ కుమార్....



వెలుగోడు నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు మండలం గుంతకందాల బోయ రేవుల వెలుగోడు గ్రామంలో వరి పొలాలను ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండలంలో ముమ్మరంగా వరి కోతలు చేపడుతున్నారని దిగుబడులు 35 నుండి 40 బస్తాలు ఎకరాలకి నికరంగా వస్తుందని, ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని ఏవో పవన్ తెలిపారు. రైతులు రబీలో సాగుచేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంట బీమా చేసుకోవాలని రైతులను కోరారు. అకాల వర్షాలకు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పుడు పంట నష్టపోయిన రైతులకు బీమా రక్షణగా ఉంటుందని ఏవో తెలిపారు. బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు అలాగే కౌలు రైతులు మీసేవ ద్వారా లేదా పంట రుణం పొందిన బ్యాంక్ ద్వారా పంట బీమా ప్రీమియం చెల్లించి ఈ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు ఏఈఓ అంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అప్సర్ అర్ఫత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

కొత్తపల్లి: నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మేరి సోమవారం సూచించారు. ఆధార్ కార్డులో పుట్టిన తేదీలు, బయోమెట్రిక్ అథెంటికేషన్, అడ్రస్ మార్పులు, మొబైల్ నెంబర్ మార్పు, యాడ్ చేసుకోవడం వంటివి ఉంటే చేయించుకోవాలని తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 26 వతేది ముసలిమడుగు, ఎర్రమఠం, 27న పెద్దగుమ్మడాపురం, 28 న శివపురం, 29 వతేదిన గోకవరం గ్రామాలలో గ్రామసచివాలయాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల స్థానిక ప్రథమనంది దేవస్థాన ఆవరణం నందు కార్తీక మాసం సందర్భంగా ఈర్ల రమణ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్తీక మాసం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని ఎంతో మంది భక్తాతలు ఈ కార్యక్రమం నందు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు . అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఈర్ల రమణ ని అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ యాదవ్ , ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , బి.శివ రామ్ , ఈర్ల రామకృష్ణ , ఎం.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీలకు ద్రోహం జగన్మోహన్ రెడ్డి





### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల పట్టణంలో 5 వ వార్డ్ నడిగడ్డ ఫాతిమా మజీదు కమిటీ సభ్యులు మరియు వార్డు ప్రజలు మరియు నందమూరి నగర్ వార్డు ప్రజలు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ గారిని దృశ్యాలువతో సన్మానించి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎంతో వివక్షకు గురి అయి ముస్లిం మైనార్టీ సోదరులకు రావలసిన పథకాలు అందక సామాజికంగా ఆర్థికంగా వెనకబడి పోవడం జరిగింది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సోదరులకు ఒక స్వర్ణ యుగంలా ఉండేది. ముస్లిం మైనార్టీల ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎన్నో సంక్షేమ పథకాలు, ఆడపిల్లల వివాహాలకు దుల్హన్ 50 వేలు, దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఇమాం మౌజనులకు జీతాలు, షాది ఖానాలు, ఈద్గాలు, మదర్సాల నిర్మాణం ఎన్నో పథకాలు అందేవి, మాయమాటలతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ద్రోహం చేశారు. అది తెలుసు కున్న ముస్లిం మైనార్టీ సోదరులు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పక్షాన నిలబడి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 150 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబునాయుడు, ముస్లిం మైనార్టీల కూడా అండగా ఉంటామని భరోసానివ్వటం మా అదృష్టంగా భావి

స్తూ నన్ను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నుకున్నందుకు ఆయన కు ధన్యవాదాలు తెలిపారు.

.రాష్ట్రం బాగు పడాలన్నా ,అభివృద్ధి జరగాలన్న విజన్ లీడర్ చంద్రబాబు తోనే సాధ్యం అని ప్రజలందరూ నిరూపించారని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు,ప్రజలకోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేశానని అన్నారు.రాష్ట్రంలో వైసిపి పాలనలో మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా వారికి మద్దతుగా నిలచానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఖాజా ఫరీద్, అబ్దుల్ రషీద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాజా హాఫిజ్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తపల్లి: నవంబర్ 25 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్రంలో రాబోవు 2,3 రోజుల్లో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కె.మహేష్ సోమవారం తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారినుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు కొతకి సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని చెప్పారు. పూర్తిగా ఆరని పనలను కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవాలని వివరించారు. గింజ తడిచినట్లు అయితే మొతకెత్తకుండా ఉండడానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై ఉండేవిధంగా పిచికారి చేయాలని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో పొలంలో నలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపివేయాలని. వెల్లడించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకొంటే తుఫాన్ ప్రభావం నుంచి కొంతమేర బయటపడవచ్చునని సూచించారు.

## గంగపుత్రులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### గంగపుత్రులు సంఘం అధ్యక్షులు హండే శాంతయ్య

మంత్రాలయం , న్యూస్ :- రాష్ట్రంలో ఉండే గంగపుత్రులు అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మంత్రాలయం గంగపుత్రులు సంఘం అధ్యక్షులు హండే శాంతయ్య అన్నారు. సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్తీక వన భోజన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు తుంగభద్ర నది తీరం లో వెలసిన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనంపై గంగమ్మమాత, భీష్మ మహర్షి చిత్రపటాలను ఉంచి మహిళలు, కళాశాలతో యువకులు డప్పుల మధ్య ఎంటీఆర్ సర్కిల్, ప్రధాన రహదారి, జాతీయ రహదారి మీదుగా గ్రామ శివారులోని ఉసిరి వనం వరకు ఊరేగించారు. అనంతరం మహిళలు ఉసిరి వనంలో ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు చేసి హారతులిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ వాతావరణం లో గంగపుత్రుల వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థుల అశిస్సులతో గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , గంగపుత్రులు సభ్యులు హండే హనుమంతు , బంగి భీమయ్య , బొంబాయి శివ , కంతం నరసింహులు , వట్టేప్ప చిన్న సుంకప్ప , నరసింహ , పెద్దలు యువకులు , పాల్గొన్నారు.



## కర్నూలు వైద్య కళాశాల మెన్స్ హాస్టల్ లో మత్త పదార్థాలపై వైద్య విద్యార్థుల తో అవగాహన కార్యక్రమం

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ .కర్నూలు వైద్య కళాశాల మెన్స్ హాస్టల్ లో మత్త పదార్థాలపై వైద్య విద్యార్థులతో అవగాహన నిర్వహించినట్లు తెలిపారు.

వైద్య విద్యార్థులు మత్తు పదార్థాల నిషేధంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం పూర్తిగా చెడిపోవడమే కాకుండా బంధువులకు, కుటుంబ సభ్యులకు దూరమవుతారని అన్నారు.

కేఎంసీ ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ

వైద్య విద్యార్థులతో మత్తు పదార్థాల పై అవగాహన నిర్వహించినట్లు తెలిపారు అనంతరం ముత్తు పదార్థాలు ఎవరు బానిస కాకూడదున్నారు

మతుపదార్థాలను తరమి కొట్టడంలో ప్రతి విద్యార్థులు భాగస్వామ్యం కావాలి అని అన్నారు.

వైద్య విద్యార్థిలు అవగాహన కల్పించి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు.

ఈ కార్యక్రమానికి కేఎంసీ ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్, డా.రేణుక దేవి, డా.సాయి సుధీర్, డా.విజయ ఆనంద బాబు, మెన్స్ హాస్టల్ వార్డెన్ డా.నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్, డా.సోమశేఖర్, మరియు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.



# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.





## అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప చీఫ్ బ్యూరో, నవంబర్,25పల్లె వెలుగు న్యూస్** అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తో పాటు జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి...లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగాపరిష్కరించాలన్నారు. జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. సిద్ధవటం మండలం ఖాజీపల్లి గ్రామానికి చెందిన

డి. పవన్ కుమార్ రెడ్డి ఖాజీపల్లి పాత ఊరు నుండి సమాధులు వెళ్లే దారి 2 కీమీ. సిసి రోడ్డు

మంజూరు చేయాలని కొరకు అభ్యర్తించారు.

లింగాల మండల కేంద్రం కు చెందిన ఎం. విశ్వనాథ రెడ్డి తన ఆధీనంలో ఉన్న పొలాలకు వెళ్ళనివ్వకుండా అలవలపాటి రామిరెడ్డి అడ్డుకొంటున్నారని, తమ పొలానికి దారి చూపాలని కోరారు.

లింగాల మండలం మురారచింతల గ్రామానికి చెందిన జి. శివ లక్ష్మీదేవి సర్వే నెం. 235 నందు1 ఎకరా భూమిని తన పేరు పై ఆన్లైన్ చేసి 1బి ఆడంగల్ వచ్చేటట్లు చేయాలని అభ్యర్తించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో ఉల్లిగడ్డ బస్తాల దుండగులు

### - ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**కొత్తపల్లి: నవంబర్ 25(నంది పత్రిక)** మండలం లోని ఎదురుపాడు గ్రామంలో శనివారం వేకువజామున బోయ రాముడు కళ్ళం దొడ్డిలో ఆరబెట్టిన ఉల్లిగడ్డలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో లో కేసు నమోదు చేయబడింది ఈ కేసు లో దర్యాప్తు జరుగుతున్నడంతో సోమవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు ఎస్సై ఎం కేశవ వారి సిబ్బందితో బావాపురం క్రాస్ రోడ్డు వద్ద దొంగిలించబడిన ఉల్లిగడ్డ బస్తాలను ఆటో లో తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పట్టుకున్నరు వడ్డే మధు, షేక్ షాకీర్ ఇద్దరిదీ కర్నూలు టౌన్ ఒక్కరిది ఎదురుపాడు గ్రామానికి చెందిన పూసలపాటి వెంకటేశ్వర్లు ను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఐదు సంచుల ఉల్లిగడ్డలను వాటి విలువ(10,000). మరియు బజాజ్ ఆటో ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది

## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




**మంచిర్యాల** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస రావు, హరికృష్ణతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట, జన్నారం, కాసి పేట, మంచిర్యాల, మందమర్రి, కోటపల్లి, గర్మిళ్ల, చెన్నూరు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దర ఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్క రించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు.

**తక్కువ వయసు వారు ఓటర్లుగా నమోదు**

చెన్నూరు,దుగ్నేపల్లిలో తక్కువ వయస్సు ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రకాష్‌రెడ్డిలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. వారి వయస్సును నిర్ధారణ చేసి ఓటరు జాబితా నుంచి తొలగించాలని, దీనిపై విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ధాన్యం నిల్వ చేసేదెలా..?

**మంచిర్యాల,** జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ధాన్యాన్ని మిల్లుల్లో నిల్వ చేసేందుకు అధికారులు మల్లగుల్లాలు పడుతు న్నారు. సీఎంఆర్ పెండింగులో ఉన్న రైస్‌మిల్లులపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో సివిల్ సప్లయిస్ అధికారులు వానాకాలం సీజన్‌లో ధాన్యం దించేందుకు కేవలం 13 మిల్లులను మాత్రమే ఎంపిక చేసి జియో ట్యాగింగ్ ఇచ్చారు. జిల్లాలో మొత్తం 54 రైస్‌మిల్లులు ఉండగా వాటిలో బాయిల్డ్-19, రా రైస్ మిల్లులు 35 ఉన్నాయి. సీఎంఆర్ పెండింగు కారణంగా అధికారులు 12 మిల్లులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించగా, మరో రెండు మిల్లులపై కేసులు నమోదు చేశారు. దీంతో అభియోగాలు ఎదుర్కొంటున్న మిల్లర్లకు ఈసారి ధాన్యం ఇవ్వవద్దన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు వాటిని పక్కన బెట్టారు. అయితే కేసులు ఎదుర్కొంటున్న 14 మిల్లులతోపాటు జియో ట్యాగింగ్ ఇచ్చిన 13 పోను మిగతా 27 మిల్లులకు కూడా అధికారులు అనుమతులు ఇవ్వడం లేదు.

**నిలువ చేయడంలో ఇబ్బందులు**

జిల్లాలో 13 మిల్లులకు అధికారులు ధాన్యం ఇవ్వాలని నిర్ణయించడంతో ధాన్యం నిలువ చేసేందుకు స్థలాలు వెతుకుతున్నారు. జిల్లాలో 1,60,605 ఎకరాల్లో ఈ సీజన్‌లో 3,68,140 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. అందులో ప్రైవేటులో అమ్మకాలు, పంట నష్టాలు పోను కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాల్సి ఉంది. అయితే అధికారులు ఎంపిక చేసిన ప్రకారం 13 మిల్లుల సామర్థ్యం కేవలం 64 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ క్రమంలో మిగతా 1,36,000 మెట్రిక్ టన్నులను ఎక్కడ దించాలో తెలియని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. మిగతా ధాన్యం నిలువ చేసేందుకు ప్రైవేటు భవనాలు ఏర్పాటు చేస్తుండగా, ఇంకా మిగిలిన దాన్ని ఇతర జిల్లాలకు తరలించి నిలువ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే అన్ని జిల్లాలోనూ సీఎంఆర్ పెద్ద మొత్తంలో పెండింగులో ఉంది. ఈ క్రమంలో ఇతర జిల్లాల్లో ధాన్యం ఎలా నిలువ చేస్తారో అధికారులకే తెలియాలి.





# శివనామ స్మరణతో మార్మోగిన మహానంది క్షేత్రం

**మహానంది నవంబర్ 25పల్లె వెలుగు న్యూస్** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని మహానంది పుణ్యక్షేత్రం భక్తుల శివనామ స్మరణలతో మార్మోగింది.వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు.స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన దర్శనం రాత్రి వరకు నిర్విరామంగా స్వామి అమ్మవార్ల దర్శనం కొనసాగింది.భక్తులు కొనేర్లలో పుణ్యస్నానాలు ఆచరించి,ఆలయ ధ్వజస్తంభం,నాగుల కట్ట,ఆలయ ముఖ మండపం ప్రాంగణల్లో కార్తీక దీపాలను వెలిగించారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకార్చనలు నిర్వహించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈఓ ఎన్.శ్రీనివాసరెడ్డి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు దేవస్థానం తరపున పాలు,బిస్కెట్ లను అందజేశారు.పలువురు దాతలు స్వచ్ఛందంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు నిర్వహించారు.





# వాళ్ళూ మనమూ ఒకటే!

కాలం తెస్తున్న మార్పులను కథానిక నమోదు చేసినంత ప్రభావశీలంగా మరో ప్రక్రియ చేయలేదు. తక్షణ ప్రాముఖ్యం ఉన్న అంశాన్ని పాఠకుని దృష్టికి తెచ్చే కాల్పనిక ప్రక్రియ కావటం వల్ల కథానిక సాహిత్య రంగంలో తొందరగా నిలదొక్కుకుంది. పరిమిత పాత్రలతో, సంఘటనలతో, సన్నివేశాలతో ఆయా రచయితలు సృష్టించే కాల్పనిక ప్రపంచం లోకి పాఠకుడ్ని తీసుకు వెళ్తుంది. పాత్రల ప్రపంచాన్ని పాఠకుల ప్రపంచంతో సమన్వయం చేస్తుంది. మంచి భాషా శైలులు, సంవిధాన శిల్పం కథానికను బలోపేతం చేస్తాయి. సత్యాన్నీ తాత్వికతనూ జీవితంతో మేళవించి గొప్ప రచయితలు రాసిన కథానికలు పాఠకుల స్థాయిని పెంచుతాయి.

సీనియర్ జర్నలిస్ట్ పి.వి. సూర్యనారాయణ మూర్తి ఉర్దూ భాషలో బాగా కృషి చేసి, తనకు నచ్చిన ఉర్దూ సాహిత్యాన్ని, ముఖ్యంగా కథానికలను, తెలుగు లోకి అనువదించి 'మెహక్ హైదరాబాదీ' అన్న కలం పేరుతో ప్రచురిస్తున్నందుకు అభినందించక తప్పదు. ఆయన ఇప్పటిదాకా పది పుస్తకాలను అనువదించారు. వీటిలో జిలానీ బానూ కథలు రెండు సంపుటాలు, సాదత్ హసన్ మంటో కథలు రెండు సంపుటాలు, అమృతా ప్రీతమ్ నవల 'పింజర్', మఖ్దూమ్ మొహియుద్దీన్ వివాదాస్పద రచన 'హైదరాబాద్' మొదలైనవి ఉన్నాయి. జర్నలిస్ట్‌గా 2021లో రిటైరైన తర్వాత అవిశ్రాంతంగా చేస్తున్న సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం వారిని ఉన్నత విద్యా శాఖ లోని ఉర్దూ భాషాభివృద్ధి జాతీయ మండలి సభ్యులుగా నియమించింది. ఇది ఒక అనువాదకునికి లభించిన అరుదైన గౌరవం.

'మెహక్ హైదరాబాదీ' ఇరవై రెండు ఉర్దూ కథానికలను ఉర్దూ మూలం నుంచి తెలుగులోకి అనువదించిన కథా సంకలనం పేరు 'గుల్‌దస్త'. ఈ పుస్తకంలోని కథల అనువాద కార్యక్రమంలో ఒక పరిశోధనాత్మక దృక్కోణం సూత్రం లాగా ఇమిడి ఉంది. అది%-% "ఇక్కడి హిందువుల జీవితాలపై ముస్లిం రచయితలు ఎలాంటి కథలు రాశారు?" అన్నది. ఇదొక అన్వేషణ. అనువాదకుడు ఈ రెండు భాషల మధ్య సరికొత్త వంతెన వేస్తున్నాడు. దీన్ని ఉర్దూ సాహితీ మిత్రులు కూడా అనుసరిస్తే రెండు భాషల సాహిత్యం సుసంపన్నమవుతుంది.

రషీద్ కురేషీ 1938లో రాసిన కథ 'వితంతువు' (బేవా). భర్త చనిపోయిన తర్వాత సాటి స్త్రీల మధ్య కూడా ఒక అస్పృశ్యగా బతకటం యుక్త వయసులో ఉన్న షీలాకు దుర్భరమైపోతుంది. కూతుళ్ళ విషయంలో ఒక రకంగా, కోడళ్ళ విషంలో మరో రకంగా ప్రవర్తించే నోరున్న అత్తలకు హిందూ సమాజంలో దాదాపు ప్రతి ఇల్లూ కేంద్రమే. ఈ అత్త కూడా షీలాను ఇంట్లో నుండి గెంటే స్తుంది. షీలాకు సవతి తల్లి రంపపు కోత భరించక తప్పలేదు. ఈ దశలో యువకుడైన శంకర్ అనే ట్యూషన్ మాస్టారితో పరిచయం ఆమెకు ఒక వరమూ, శాపమూ కూడా. శంకర్ అనే వ్యక్తి పరిధి లోకి ఆమె జీవితం కుంచించుకు పోయింది. అతని ప్రేమ ప్రతిపాదన వల్ల ఆమె ఆలోచనలు పెళ్ళి వైపు మళ్ళాయి. కానీ అతడు ఈ వితంతువును వదిలేసి ఒక కన్యను పెళ్ళాడతాడు. దీంతో కథ విషమ స్థితికి చేరుకుంది. మూడు కోణాల ప్రేమకథ ఒక ప్రాణాన్ని బలి తీసుకుంటుందన్న సూత్రం ప్రకారం షీలా ఈ లోకం నుండి నిష్క్రమిస్తుంది. చనిపోయిన భర్త, అత్త, సవతి తల్లి, శంకర్, శంకర్ భార్య %-% ఈ ఐదుగురితో మారుతూ వచ్చిన సంబంధాల దృష్ట్యా సంఘర్షణకు లోనైన స్త్రీ షీల. ఈ సంఘర్షణను చిత్రించిన తీరులో రచయిత సమర్థత కనిపిస్తుంది. ఒక్కోసారి ఒక సంఘటన సహజ పరిణామ క్రమంలో పతాక స్థాయిని అందుకుంటున్న ఘట్టంలో దాని నిర్వహణ చేతగాని కథకులు చేతులెత్తేస్తుంటారు. ఈ కథానికలో ఆ లోపం కనిపించదు. ఇది స్త్రీ కోణం నుంచి కథనం చేయబడ్డ కథానిక.

హిందూ సమాజంలో వితంతువుల సమస్య మతంతో ముడివడి ఉన్న అంశం. ముస్లిం సమాజంలో వితంతు సమస్య లేదనే చెప్పవచ్చు. తమ మతంలో లేని వితంతు సమస్య హిందూ సమాజంలో ఎట్లా ఉందో తమ పాఠకులకు తెలియజేయాలన్న ఆసక్తి నాటి ఉర్దూ రచయితలకు ఉండటం సహజం.

'ఉప్పెన' (సైలాబ్) కథానికను కదీన్ జమాఁ 2005లో రాశాడు. కథానాయిక నళిని పెళ్ళీడుకు వచ్చేసరికి ఒక నేపథ్యం ఏర్పడిపోయింది. ఆమెకు విష్ణుమూర్తి పట్ల ఎనలేని భక్తి శ్రద్ధలు ఏర్పడ్డాయి. ఒక రోజు పెద్ద తుఫాను వచ్చింది. సముద్రం చెలియలికట్ట దాటింది. నళిని, ఆమె భర్త పిల్లలను ఎత్తు కొని ఆత్మరక్షణ కోసం బయలు దేరారు. ఇంత ఆపదలో కూడా బరువైన విష్ణుమూర్తి విగ్రహాన్ని తనతోపాటు తెచ్చుకోవటం నళిని మరిచిపోలేదు. విగ్రహం సముద్రంలో జారిపడిపోయింది! వారు సురక్షితంగా గమ్యం చేరుకున్నారు. ఈ కథలో అంతఃసంఘర్షణకు భౌతిక పరిస్థితులు కారణమయ్యాయి. విష్ణుమూర్తి తాను సముద్రంలో మునిగిపోయి తమను కాపాడాడన్న భావన కూడా నళినికి దుఃఖ హేతువే. ఆమె భక్తిప్రపత్తులు విగ్రహాన్ని ఆశ్రయించే ఉన్నాయి. ముస్లిం సమాజంలో లేని విగ్రహారాధన హిందువుల విశ్వాసాలలో ప్రధాన భాగం. దీన్నే రచయిత ఈ కథానికలో తుఫాను ద్వారా చిత్రించాడు.ఫాతిమా తాజ్ అన్న రచయిత్రి 2002లో రచించిన 'జీవిత చక్రం' (జీవన్ ధారా) కూడా విగ్రహారాధనకు సంబంధించిన కథే. ఇందులోని కథానాయిక పట్ల రచయిత్రి ప్రదర్శించిన గౌరవం, సానుభూతి పాఠకుడ్ని ఆకట్టుకుంటాయి. మరికొన్ని ఇతర కథల్లో కూడా హిందువుల మత సాంస్కృతిక మనోవ్యవస్థను గౌరవంతో దర్శించే శక్తి తమకు ఉందని ఉర్దూ రచయితలు నిరూపించుకు న్నారు. అంతరాంతరాల్లో లౌకికవాదం బలపడుతున్నదనటానికి ఇది సూచిక.ఏ మతం వారి జీవితానికైనా ఆర్థిక శక్తే కేంద్రం. ఈ కేంద్రం చుట్టూ తిరిగే జీవితాలలో ఎంతో సమానత్వం, కొంత భిన్నత్వం ఉంటాయి. 'గుల్‌దస్త' కథలు ఈ సత్యాన్నే చెప్తున్నాయి. ఇక అనువాద విషయానికి వస్తే%-% మూల విధేయ పద్ధతికి చదివించే గుణం తోడైతే అనువాదకుని కృషి సార్థకమవుతుంది. మెహక్ హైదరాబాదీ కృషి సార్థక కృషి అని 'గుల్‌దస్త' పరిమళాలు చాటి చెప్తున్నాయి.

# శోభిత రేంజ్ ఇది.. ఇప్పుడు చెప్పండ్రా అబ్బాయిలు



నటి సమంతతో విడాకుల అనంతరం యాక్టర్ నాగ చైతన్య బాలీవుడ్ బ్యూటీ శోభిత ధూళిపాళ్లను వివాహం చేసుకోనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలువురు నాగ చైతన్య అభిరుచిని అవహేళన చేస్తూ.. శోభితాని ట్రోల్ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రోల్స్‌కి తన భాషలో సమాధానం చెప్పింది శోభిత. అది మాటల్లో కాదు చేతల్లో. ఇంతకీ ఆమె ఏం చేశారంటే..

శరీర సౌందర్యమే బ్యూటీ అనుకుంటే దానికంటే మూర్ఖత్వం ఏమి ఉండదు. బుద్ధి, ప్రతిభలు అసలైన అందానికి ప్రామాణాలు. ఇలా అయితే శోభిత మోస్ట్ బ్యూటీ ఫుల్ వుమెన్. తనదైన విలక్షణ నటనతో బాలీవుడ్ తో పాటు వివిధ ఇండస్ట్రీలలో మంచి పేరు సంపాదించుకుంది ఆమె. కానీ, ఎందుకో తెలుగు ప్రేక్షకులు కాస్త ఈర్ష పెంచుకున్నారు. ఇదంతా పక్కన పడితే ఆమె ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది.

ఈ ఏడాది ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేయనుంది. భారత కాలమానం ప్రకారం ఈ వేడుక మంగళవారం తెల్లవారుజామున 3:30 గంటలకు టీవీలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్‌కు తొలిసారి ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు. దాదాపు 14 విభాగాల్లో ఎంపిక చేసి అవార్డులు ప్రకటిస్తారు.

కాగా, ఈ ఏడాది అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' ఉత్తమ డ్రామా సిరీస్ విభాగం- 2024 అంతర్జాతీయ ఎమ్మీ అవార్డులకు నామినేషన్స్‌లో నిలిచింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ – సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో – సీజన్ 2 (అర్జెంటీనా)లతో ఈ అవార్డు కోసం పోటీపడనుంది.

ఇక నాగచైతన్య – శోభితా ధూళిపాళ్ల వివాహం డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరగనుంది. ఇరు కుటుంబాల పెద్దలు, ఆత్మీయుల సమక్షంలో ఈ వేడుక జరగనుందని



తెలుస్తోంది. దీనిపై తాజాగా నాగార్జున (%చీaస్త్రaతీjబఅa%) కూడా స్పందించారు. "కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని పిలవాలని అనుకుంటున్నాం. స్టూడియోలో అందమైన సెట్‌లో వీళ్ల పెళ్లి జరగనుంది. అలాగే పెళ్లి పనులు కూడా వాళ్లిద్దరే చేసుకుంటామన్నారు" అని అన్నారు. రిసెప్షన్ వివరాలను త్వరలో తెలుపుతామని నాగ్ చెప్పారు. నాగచైతన్య ప్రస్తుతం 'తండేల్' చిత్రం చేస్తున్నారు. చందు మొండేటి దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. దాంతోపాటు కార్తిక్ దండు దర్శకత్వంలో ఓ సినిమాను చై పుట్టినరోజు సందర్భంగా ప్రకటించారు.

# 'అబద్ధమేవ జయతే' అంటున్న కార్తికేయ..



అబద్ధాలు ఆడితే ఆడపిల్లలు పుడతారు అని ఓ సామెత ఉంటుంది. మరి అది నిజమేనా? అన్న కాన్సెప్ట్‌తో ఓ కామెడీ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. సుశాంత్ యష్కీ, ప్రవణ్య రెడ్డి, మాస్టర్ విక్రాన్, మాస్టర్ భాను, విజయ కృష్ణ, వెంకీ లింగం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'అబద్ధమేవ జయతే' చిత్రానికి కె. కార్తికేయన్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. పర్పుల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై శివుడు, రాకేష్, సృజన గోపాల్ సహ నిర్మాతలుగా కొండా సందీప్, అభిరామ్ అలుగంటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

'అబద్ధమేవ జయతే' చిత్రానికి సంబంధించిన టైటిల్ లోగోను యంగ్ హీరో కార్తికేయ లాంచ్ చేశారు. టైటిల్ చాలా వెరైటీగా ఉందని అభినందిస్తూ చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. విలేజ్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రం లో ఒక ఇరవై ఏళ్ల క్రితం ఉన్న సెట్ ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతుంది. మ్యూజిక్ డైరెక్టర్ పవన్ ఈ సినిమా కి సంగీతాన్ని అందిస్తున్నారు. వికాస్ చిక్‌బల్లాపూర్ కెమెరామెన్‌గా, షాదో ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

సూరారం, వేములవాడ, వికారాబాద్, రాజమండ్రి, కాకినాడ ఇలా చాలా గ్రామీణ వాతావరణంలోనే సినిమాను షూట్ చేశారు. చిత్రయూనిట్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ సినిమాకు రిలీజ్ చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# మైత్రికి దేవి దూరం.. పుష్ప ఎఫెక్ట్



ఇప్పటికే సితార, హారిక హాసిని సంస్థలకు దూరమైనా దేవి ఇప్పుడు మైత్రికి దూరమవ్వనున్నారా? తాజాగా ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా అవుననే అంటున్నారు విశ్లేషకులు. ఇంతకీ ఏమైందంటే..'పుష్ప 2 సినిమా విషయంలో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (%ణవఙూఱ శ్రీతీఱ ూతీaంaస%) మైత్రీ మూవీస్ సంస్థ మధ్య ఏదో ఇష్యూ నడుస్తోందని కొన్ని రోజులుగా టాక్ నడుస్తోంది. ఈ విషయం బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం మరో ముగ్గురు సంగీత దర్శకుల్ని రంగంలోకి దింపినప్పుడే అర్థమైపోయింది. ఈ నేపథ్యంలోనే మైత్రి నిర్మాణ సంస్థకి దేవి దూరమవుతున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఏమైందంటే..మైత్రి నిర్మాణంలో రామ్ పోతినేని '%ూaశ్రీaశ% 22' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తారని అంత భావించారు. రామ్ తో దేవికి మంచి ఫ్రెండ్షిప్ ఉంది. వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన సినిమాలు కూడా సూపర్ హిట్ గా నిలిచాయి. అయితే ఈ సినిమాకి తమిళ్ సెన్సేషన్ ద్వయం వివేక్-మెర్విన్ సంగీతం అందించనున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో దేవి.. మైత్రికి దూరమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే సితార, హారిక హాసిని సంస్థలకు దేవి దాదాపు దూరం అయ్యారు.ఇక ఆదివారం చెన్నైలో జరిగిన పుష్ప వైల్డ్ ఫైర్ ఈవెంట్ లో దేవి మాట్లాడుతూ.. పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తననే అంటూనే ఉంటారని, ఇప్పుడు కూడా ఫంక్షన్‌కి లేట్ గా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని నవ్వుతూనే నిర్మాతలకి చురకలు అంటించారు. ఎవరూ మనకు క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్ పైన పేరైనా తప్పదని కామెంట్ చేశారు దేవి.


నిర్మాత రవిశంకర్ ఉద్దేశించి మాట్లాడిన దేవి శ్రీ ప్రసాద్.. నేను వేదికపై ఎక్కువ సమయం తీసుకుంటున్నానని అనొద్దు. మీకు నాపై చాలా ప్రేమ ఉంది. ప్రేమ ఉంటే ఫిర్యాదులు కూడా ఉంటాయి. నా విషయంలో మీకు కంప్లైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఈవెంట్ కు వచ్చేటప్పుడూ రాంగ్ టైమింగ్ అన్నారు. ఇవన్నీ వ్యక్తిగతంగా అడిగితే పెద్ద కిక్ ఉండదు. ఇలా ఓపెన్‌గా మాట్లాడుకుంటేనే బాగుంటుంది. నేనెప్పుడూ ఆన్ టైమ్ అన్నాడు. దీనిపై బన్నీ సుకుమార్‌ల పేర్లు తీసుకు రాకుండా ప్రొడ్యూసర్లకు తాను ఆన్ టైమ్ అని చెప్పటం చర్చనీయాంశంగా మారింది. నిజానికి సుకుమార్ రీ షూట్‌ల వల్ల దేవిశ్రీ ప్రసాద్ వర్క్ ఆలస్యం అయిందని ప్రచారం జరుగుతున్న తరుణంలో.. పబ్లిక్ ఈవెంట్ లో తన తప్పేమీ లేదని దేవిశ్రీ క్లారిటీ ఇచ్చుకున్నాడా అనే చర్చ నడుస్తోంది. ఈ సినిమా కథ, బన్నీ నటన మరో స్థాయిలో ఉంటాయని. తాను ఫస్టాఫ్‌కి ఫిదా అయినట్లు చెప్పాడు. త్వరలోనే మరో మాస్ పాట విడుదల కానుందని, అందులో బన్నీ ఊర మాస్ స్టెప్పులు చూస్తారని దేవి చెప్పారు.

# అలా ఎందుకు అనుకుంటారో తెలీదు..



నటిగానే కాదు నిర్మాతగానూ బిజీగా ఉన్నారు తాప్సీ. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె చిత్ర పరిశ్రమలో తనకు వచ్చే అవకాశాల గురించి మాట్లాడారు

నటిగానే కాదు నిర్మాతగానూ బిజీగా ఉన్నారు తాప్సీ(%ఊaజూరవవ%). ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె చిత్ర పరిశ్రమలో తనకు వచ్చే అవకాశాల గురించి మాట్లాడారు. ' ఇండస్ట్రీ లో ఉన్న అగ్ర దర్శకనిర్మాతలు నేను పెద్ద హీరోల సినిమాల్లో నటించనని అనుకుంటారు. సవాళ్లతో కూడిన పాత్రలే అంగీకరిస్తానని, మిగతా వాటికి ఓకే చెప్పనని అనుకుంటారు. అది నిజం కాదు. అగ్ర హీరోల సినిమాల కథలు నా దగ్గరకు రావని నా మేనేజర్లు కూడా ఎప్పుడూ అడుగుతుంటారు. స్టార్ హీరో (%ఘ్తుఱ ఎఱజూaవఱ%) సినిమాల్లో నటించాలనే ఒత్తిడి నాకేం లేదు. 'డంకీ' చేసినందుకు చాలా రిలాక్స్‌గా ఉన్నారు. అలాంటి సినిమాలే ఎక్కువ చేయాలనుకుంటున్నాను. మంచి పాత్రలుంటే ఏ హీరో సినిమాలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా. 'హసీన్ దిల్‌రుబా'లో నా పాత్ర ఎంతో ఆనందాన్నిచ్చింది. నిజ జీవితంలో నేను అలాగే ధైర్యంగా, తెలివిగా ఉంటాను' అన్నారు.



ప్రస్తుతం తాప్సీ 'గాంధారి' చిత్రంలో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. కిడ్నాప్ అయిన తన కూతురుని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు.

# 'కాంతార చాప్టర్ 1'కి బ్రేక్.. ఘోర ప్రమాదం




'కాంతార చాప్టర్ 1' సినిమా షూటింగ్ ఆగిపోయినట్లు వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఒక అవాంఛనీయ సంఘటన ఈ వార్తలకి మూల కారణం. నిజంగానే సినిమా ఆగిపోయిందా? మేకర్స్ ఏమన్నారంటే..

కన్నడ నటుడు రిషబ్‌శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' (%ఖుఙఖ్తుఱ జప్ష్టుజశీతీ 1). 2022లో చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో చక్కని విజయం అందుకొంది.రూ.16 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకోగా రూ.450 కోట్ల వసూలు చేసిందని అంచనా. ఈ చిత్రానికి గాను ఆయన ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఒక అవాంఛనీయ సంఘటన కారణంగా షూటింగ్ నిలిపివేసినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇంతకీ ఏమైందంటే..

తాజాగా ఈ సినిమా షూటింగ్ నిలిపివేస్తున్నట్లు వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఆదివారం రాత్రి ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న బస్ బోల్తా పడింది. ఈ బస్సులో 20 మంది జూనియర్ ఆర్టిస్టులు ఉన్నారు. కాగా, ఆరుగురు గాయపడినట్టు పోలీసులు తెలిపారు. హంబోలే సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 న పాన్ ఇండియా వైడ్ విడుదల కావాల్సి ఉంది. అయితే ఇది కేవలం మైనర్ ఆక్సిడెంట్ అని సినిమా షూటింగ్ నిలిపివేయడం లేదని మేకర్స్ ప్రకటించారు.

ఈ సినిమాలో జయరామ్, జిషుసేన్ గుప్తా కీలక పాత్రధారులు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ దీనిని నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషబ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో గత కొన్నాళ్లుగా కఠిన శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ గత కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై ఎన్టీఆర్ కూడా స్పందించారు. రిషబ్ ప్లాన్ చేస్తే తాను తప్పకుండా యాక్ట్ చేస్తానని అన్నారు.

# 'పుష్ప 2' హైదరాబాద్ ఈవెంట్ ఎక్కడంటే.. 'వెన్యూ ఫిక్స్'



'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్ డిజాస్టర్ తర్వాత 'పుష్ప' మేకర్స్ తగిన జాగ్రత్తలతో ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోని ఒక భారీ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఎక్కడంటే?

రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో వరుస ఈవెంట్‌లతో అభిమానుల్లో హీట్ పెంచుతుంది 'పుష్ప ది రూల్' టీమ్. ఇప్పటికే పాట్నాలో ఫైర్ ఈవెంట్ తో అదరగొట్టిన టీమ్ ఆదివారం చెన్నై లో వైల్డ్ ఫైర్ ఈవెంట్ నిర్వహించారు. ఇంకా కలకత్తా, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్ లలో భారీ ఈవెంట్లు చేయాల్సి ఉంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారనే క్యూరియాసిటీ ఏర్పడింది. ఎట్టకేలకు వెన్యూ ఫిక్స్ అయినట్టు పక్క సమాచారం అందింది. ఇంతకీ ఎక్కడంటే..

జూనియర్ ఎన్టీయార్ 'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఫ్లాప్ కావడంతో పెద్ద సినిమాల మేకర్స్ ఈవెంట్స్ ని



జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నారు. సాధారణంగా పెద్ద హీరో సినిమా ఈవెంట్ అంటే అభిమానులు తాకిడి గట్టిగానే ఉంటుంది. ఆ సినిమా ఇంకా పాన్ ఇండియా రిలీజ్ అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్టీయార్ లాంటి మాస్ హీరో సినిమాకి నోవాటెల్ హోటల్ లో ఫంక్షన్ నిర్వహించడం ఎంత పెద్ద తప్పిదమో తెలిసి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మూడేళ్ళ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్న 'బన్నీ' పుష్ప 2 ఈవెంట్ కోసం ఒక పెద్ద స్టేడియం ని ఎంపిక చేసుకున్నారు మేకర్స్. తాజాగా వెన్యూ కోసం పోలీసులు పర్మిషన్ కూడా ఇచ్చేశారు. యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్స్ లో 'పుష్ప 2' ఈవెంట్ చేయనున్నారు.

ఇక 2021లో రిలీజైన 'పుష్ప' సినిమా కోసం ఎలాంటి ప్రమోషన్స్ చేయని విషయం తెలిసిందే. ఎలాంటి ప్రమోషన్స్ లేకుండానే నార్త్ మార్కెట్‌ని కూడా షేక్ చేసిన క్రెడిట్ ఆ సినిమాకే చెందుతుంది. అయితే 'పుష్ప 2' చివరి క్షణం వరకు షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా మేకర్స్ ఇలా భారీ ప్రమోషన్స్ ప్లాన్ చేశారు.

# శ్రీలీల కంటే కీర్తి నయం..'కిస్సిక్'



డ్యాన్సింగ్ క్వీన్ 'శ్రీలీల' కంటే మహానటి 'కీర్తి సురేష్'కి మంచి మార్కులు పడుతున్నాయి. అలా ఎలా సాధ్యం అనుకుంటున్నారా? ఎందుకంటే..

%పుష్ప మూవీలో 'ఊ అంటావా మావ.. ఊఊ అంటావా' పాట ఎంతగా పాపులర్ అయిందో తెలిసిందే. దానిని మించేలా 'పుష్ప -2'లో ఐటెమ్‌సాంగ్‌ను ప్లాన్ చేస్తారని అభిమానులు ఎంతో వెయిట్ చేశారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ఆదివారం 'కిస్సిక్' అంటూ అల్లు అర్జున్, శ్రీలీలపై తెరకెక్కించిన సాంగ్‌ను చెన్నైలో జరిగిన ఈవెంట్ లో విడుదల చేశారు. మరోవైపు మహానటి 'కీర్తి సురేష్' బాలీవుడ్ డెబ్యూ మూవీ 'బేబీ జాన్' నుండి 'నైన్ మటక్కా' సాంగ్ రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో కీర్తి సురేష్, శ్రీలీలాను కంపేర్ చేస్తూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఇంతకీ ఏమైందంటే..

అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రేమికులు ఎంతో ఎదురు చూసిన 'కిస్సిక్' సాంగ్ కాస్త డిసప్పాయింట్ చేసింది. 'ఊ అంటావా మావ.. ఊఊ అంటావా' స్థాయి అంచనాలను ఏ మాత్రం రీచ్ కాలేకపోయింది. దీంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ స్టార్ట్ అయ్యాయి. స్వాగ్ కింగ్ తో పాటు డ్యాన్సింగ్ క్వీన్ కాంబోలో ఈ సాంగ్ అదిరిపోతుందని అంత భావించారు. కానీ.. ఈ సాంగ్ ట్యూన్, లిరిక్స్ అభిమానులకి నచ్చడం లేదు.

మరోవైపు ఇప్పటి వరకు ఎక్స్‌పోజింగ్ , రొమాంటిక్ సీన్స్ లేకుండా క్లీన్ ఇమేజ్ బిల్డ్ చేసుకున్న కీర్తి సురేష్ బాలీవుడ్ డెబ్యూ తో ఆ ఇమేజ్ ని బ్రేక్ చేసుకుంది. తాజాగా రిలీజ్ అయినా 'నైన్ మటక్కా' సాంగ్ లో ఆమె హ్యాట్ లెవెల్ లో అందాలు ఆరబోసింది. క్లీవేజ్ షో, నాభి అందాలు, థైస్ షోతో కనిపించి అభిమానులకు షాకిచ్చింది. దీనితో కీర్తిపై కూడా ట్రోలింగ్స్ షురూ అయ్యాయి. అయితే 'కిస్సిక్' సాంగ్ తో పోల్చుకుంటే 'నైన్ మటక్కా' చాలా బెటర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే నెక్స్ట్ వీక్ 'పుష్ప 2' నుండి రాబోతున్న సాంగ్ పై నెక్స్ట్ లెవెల్ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. దీంతో అల్లు అర్జున్ 'కిస్సిక్' ఎఫెక్ట్ మర్చిపోయేలా మాయ చేస్తారేమో వేచి చూడాలి ఉంది.